17వ

# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,7 ఫిబ్రవరి 2024



## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన ఆధునిక కంటి పరీక్షలు

### -రూ. 27 లక్షల విలువగల ఆధునిక సామాగ్రి ప్రారంభం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు కంటివైద్య సేవలు ఉచితంగా అందించేందుకు రాష్ట్రప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని పకగ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వెల్లడించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కంటివైద్య విభాగం నందు కంటి పరీక్షలకు సంబంధించిన ఆధునిక కంటి వైద్య పరీక్షల సామాగ్రి సుమారు రూ.27 లక్షలు ఖరీదుచేసే పరికరాలను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక పరీక్షల పరికరాల ద్వారా మేలైన కంటిచూపును పొందే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి కంటివిభాగంలో ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. కంటిపరీక్షతోపాటు కళ్లఅద్దాలు, ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు.

మొదటి ప్రాధాన్యతగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన పారిశుధ్యం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తు న్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు,నర్సులు,సిబ్బంది ఆసుపత్రులకు వచ్చే రోగులపట్ల ప్రేమాభిమానాలతో సేవలు అందించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌స్వయంగా కంటిపరీక్షలుచేయించుకోవడం జరిగింది. తదుపరి కంటి పరీక్షల విభాగాన్ని, వార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కంటి విభాగం డా.మల్లిఖార్జున్, డిసిహెచ్ పాల్ సతీష్ కుమార్, డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### -చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా

### జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక ..జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేలా అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై పునశ్చరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబందించి కేంద్ర ఎన్నికల సంఘం,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి నుండి వచ్చే మార్గదర్శకాలను క్షుణంగా చదివి అర్థం చేసుకుని జాగ్రత్తగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలన్నారు. ఎన్నకల నిర్వహణకు సంబందించి పనులు తొలి ప్రాధాన్యతనిస్తూ ఎక్కడా ఎటువంటి చిన్న పొరపాటు జరుగకుండాజిల్లాఎన్నికలనిర్వహణ ప్రణాళికను అమలు చేయాలన్నారు.జిల్లాలో అన్ని మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సంబంధిత తహశీల్దారు, యంపిడివో,ఎస్‌హెచ్‌ఓలు పది రోజులలోపు సందర్శించి సంయుక్తతనిఖీ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈపి,జెండర్ రేషియోను కూడా పరిశీలించాలని ఓటరు జాబితాలో మరణించిన వారి పేర్లు లేకుండా సరిచూచుకోవాలన్నారు.తుదిజాబితా విడుదల చేసిన కారణంగా ముందుగా విచారణ చేసి జిల్లా ఎన్నికల అధికారి వారి అనుమతితో మాత్రమే తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల నియమ నిబంధనవళిని పారదర్శకంగా అమలు చేయాలన్నారు.నియోజకవర్గ స్థాయిలోనే ఏవైనా ఫిర్యాదులు ఉంటే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర సరిహద్దు నియోజకవర్గాలైన చింతలపూడి, పోలవరం, నూజివీడు, ప్రాంతాల్లో సంబందిత మండల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.చెక్ పోస్టులను పటిష్టంగా నిర్వహించాలన్నారు.నియోజకవర్గ స్థాయిలో ప్రతివారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు.ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే సెక్టార్ల అధికారుల నియామకం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండు షిఫ్టులతో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాల్లో వచ్చే ప్రతికూల వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభంనుండి ఎన్నికలు ముగిసేవరకు ప్రతి అంశంకు సంబంధించి రికార్డును తప్పని సరిగా నిర్వహించాలన్నారు. శాంతి భద్రతల విషయంలో మండల తహశీల్దార్ స్థానిక పోలీసులతోసమన్వయం చేసుకోవాలన్నారు.జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ ఆయా విభాగాలకు చెందిన నోడల్ అధికారులు వారికి నిర్దేశించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాలను పరిశీలించి గతంలో జరిగిన ఎన్నికల పరిస్థితులను విశ్లేషించుకొని దానికి అనుగుణంగాప్రస్తుత ఎన్నికలకు ప్రణాళిక చేసుకోవాలన్నారు. ఈపి రేషియే ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి అందుకు గల కారణాలను పరిశీలించాలన్నారు.సమావేశంలో సెబ్‌అధనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, ఐటిడిఏ పివో యం.సూర్యతేజ, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఆర్డిఓలు ఎన్ఎస్‌కె.ఖాజావలి, ఎ.అద్దయ్య, వై.భవాని శంకరి, వివిధశాఖలజిల్లా అధికారులు, నోడల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## పొరపాటున చంద్రబాబు మళ్లీ

### వస్తే డ్వాక్రా మహిళలకు అన్యాయం

### ఎమ్మెల్యే శ్రీ రంగనాధ రాజు



**పోడూరు,మేజర్‌న్యూస్ :**పొరపాటున చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే డ్వాక్రామహిళలకు అన్యాయం జరగడం ఖాయమనిమాజీమంత్రి వర్యులు జిల్లా అధ్యక్షులు శ్రీచెరుకువాడ శ్రీరంగనాధ రాజు అన్నారు.పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎనిమిదవ రోజు మన సారా ఆసరాసంబరాల్లో ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం సభలో మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గంలో 53వేల కుటుంబ సభ్యులను స్వయంగా ఇంటికి వెళ్లికలుసుకునికష్ట సుఖాలను తెలుసుకోవడంజరిగింది.అలాగే నియోజక వర్గ స్థాయిలో 13,500 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది.చంద్ర బాబు నాయుడుహయాంలో70 రూపాయలు పెన్షన్ మాత్రమే ఇచ్చేవారు.అవి కూడా మూడు నెలల కొకసారి జన్మభూమి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి వచ్చిన అప్లికేషన్లు అన్నికలిపిజిల్లాకార్యాలయంలో అందచేసేవారు. వాటిలో నాలుగు కానీ అయిదు కానీ పెన్షన్లు వచ్చేవి అవి కూడా తెలుగుదేశం పార్టీ సర్పంచ్ కానీ నాయకులు కానీ దొచేసేవారు.ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం మొత్తం పెన్షన్లు రూపంలో గ్రామ వాలంటీర్లు ద్వారా ప్రతినెలా 2,000వేల కోట్లు రూపాయలు ఇస్తున్నాం.రాష్ట్రంలోచంద్రబాబు,పవన్‌కళ్యాణ్ అభివృద్ధి లేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దూర దృష్టితో ఆలోచించి పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో డ్వాక్రా మహిళల ఉసురు మనకు తగులుతుందనీ ఆయన చెప్పటం జరిగింది.కరోనా సమయంలో కూడా మహిళలు తలెత్తి బ్రతికేలా చేసింది వైసిపి ప్రభుత్వం.ప్రతిపక్షనాయకుడుపితాని సత్యనారాయణ సంఘాలను బెదిరించి బలవంతంగా ఓట్లు వేయించుకునే పరిస్థితి ఉండేది. అంతే కాదు కులాల మధ్య తగువులు పెట్టడం.నేను ఎమ్మెల్యేగా గెలిచిన నాటికి 14కుటుంబాలు వెలిలో ఉన్నాయి.ప్రస్తుతం అటువంటి సమస్యలు ఎక్కడా లేవు.పేదల పక్షాన అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి ప్రతి డ్వాక్రా అక్కా చెల్లెమ్మ అండగా ఉండిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్రహౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డిగారు డ్వాక్రాఅక్క చెల్లెమ్మలు మరియు వివిధ ప్రజా హోదా నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## మరోసారి వైసీపీని గెలిపిస్తే మరింత అభివృద్ధి

### పాలకొల్లు ఇన్చార్జి గుడాల గోపి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** వైసిపి పార్టీ కార్యాలయంలో స్వయంసహాయక సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మంగళవారం గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు, ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా సాధికారతి అభ్యున్నతి తోడ్పడుతూ పాలకొల్లు పట్టణం లో వైస్సార్ ఆసరా 4విడతలు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు 0 వడ్డీ 3విడతలు జగనన్న చేయూత 2,117మంది 3విడతలుకాపు నేస్తం 3విడతలు అమ్మఒడి 3 విడతలు పేదలందరికీ టిడ్కో హౌసెస్ 6114 మంది లబ్ధిదారులకు అందజేశారని, 2500 మందికిఇళ్ల స్థలాలను ఇచ్చారని ,2024 ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకుంటే ఇంతకంటే ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావున్నారు, ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబెర్ చెల్లె ఆనంద్ మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ. ఆంధ్రప్రదేశ్ అర్బన్‌ఫైనాన్షియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వనం కల్యాణి , పాలకొల్లు పట్టణం అధ్యక్షులు చందాక సత్తిబాబు , జడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు ,రాష్ట్ర మహిళా సెక్రెటరీ మద్దా చంద్రకళ,రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ కర్రా జయ సరితజిల్లా జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ పేచ్చేటి కృష్ణజీ, పాలకొల్లు ఎస్సీసెల్ అధ్యక్షులు కోట రత్న రాజు పాలకొల్లు టౌన్ వార్డ్ ఇంచార్జులు గవర్నమెంట్ బోర్డు మెంబర్స్ దేవస్థానం చైర్మనులు పాల్గొన్నారు, వచ్చిన మహిళలకు గుడాల గోపి దంపతులు భోజనాలువడ్డించారు, చీరలను పంపిణీ చేశారు.

## జిల్లా ఎస్పితో ఆర్‌టిసి ఆర్.ఎం భేటీ



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేసిన ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం.ఏ వీరయ్య చౌదరి.ఈ సందర్భం గా ఆయన జిల్లాలో ఉన్నఆర్టీసీ డిపోలు,ఆర్టీసీ నడుపుచున్న సర్వీసులు గురించి వివరించారు,ఆర్టీసీ ఆదాయానికి గండికొడుతున్న ప్రైవేట్ వాహనాల అక్రమ రవాణా అడ్డుకునేందుకు ఆర్టీసీ,పోలీస్ అధికారుల ఉమ్మడి ఎన్ఫోర్స్మెంట్ టీం తనిఖీలకు సహకరించాలని కోరారు. ఎస్పీ సానుకూలంగా స్పందించి తగు ఆదేశాలు ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ భీమవరం పి.ఎన్.వి.ఎం.ఎస్ మూర్తి, షెడ్యూల్ సెల్ ఇంచార్జ్ ఆర్.బాలసుబ్రమణ్యం,పీ.ఆర్వో రావి రవి కుమార్ ఉన్నారు.

## రైల్వేట్రాక్ డ్రైనేజీ పనులు పరిశీలించిన కమిషనర్ శామ్యూల్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** స్థానిక పాతూరులో జరుగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ మంగళవారం పరిశీలించారు. ఉదయాన్నే వార్డులు పర్యటనలో భాగంగా ఆయన పాతూరులో రైల్వే ట్రాక్‌ను ఆనుకుని జరుగుతున్న డ్రైనేజీ పనులను చూడడానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఎగువ నుంచి వచ్చే మురుగు నీరు మొత్తం ఎలాంటి అంతరాయం లేకుండా దిగువకు ప్రవహించేలా డ్రైనేజీలో పూడికను తీయడంతో పాటు వెడల్పు చేయాలని కమిషనర్ శామ్యూల్ సూచించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ గోపాల్ రావు, మున్సిపల్ ఇంజనీర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

### కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10న మెగా జాబ్ మేళా

### ఫౌండేషన్ చైర్మన్ రామ్మోహన్ నాయుడు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు కొవ్వలి ఫౌండేషన్‌చైర్మన్ కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఫౌండేషన్ ఏర్పాటు చేసిననాటినుండివిద్య ,వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తూసేవాకార్యక్రమాలు కొనసాగిసున్నామన్నారు. దీనిలో భాగంగా ఈనెల 10న స్థానిక తెలగా కళ్యాణ మండపంలో మెగాజాబ్‌మేళాఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా కరపత్రాన్నిఆయన ఆవిష్కరించారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకుమెగాజాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని అన్నారు. టెక్ మహీంద్రా, అపోలో, నిట్, వెస్ట్ సైడ్, సదర్ లాండ్, టెలి పెర్ఫార్మెన్స్, పేటియం,అక్సిస్ బ్యాంకు, మెడ్ ప్లస్, డిబీఎస్ బ్యాంకు, ఎబిస్ క్యాష్ వంటి 50కి పైగా బహుళ జాతి కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని వివిధ ఉద్యోగ అవకాశాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయనిఅన్నారు.ఇప్పటికే సుమారు 3వేల మంది అభ్యర్థులు కొవ్వలి మెగా జాబ్ మేళాకు దరఖాస్తులు చేసుకున్నారని, మరో 2500 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ జాబ్ మేళాలో హాజరవ్వలేని నిరుద్యోగులకుమళ్ళీ జాబ్ మేళాను నిర్వహిస్తా మని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామ్మోహన్ నాయుడు సూచించారు.

పదవ తరగతి నుండి ఇంజనీరింగ్ చేసిన విద్యార్థుల వరకు ఈ మేళా ద్వారా ఉద్యోగాలు లభిస్తాయన్నారు.ఈ జాబ్ మేళా ప్రోగ్రాం కన్వీనర్ గా సిహెచ్ కాశీ విశాలాక్షి వ్యవహరిస్తారని అన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9849304430కి సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలోముస్కుడిరవి,మండారామకృష్ణ, సంకు భాస్కర నాయుడు, బర్రె మురళీ, సత్తినేని శ్రీనివాస్,రేవు పద్మారావు, చెల్లబోయిన వాసు, మల్లాడి మూర్తి, వెంద్ర వెంకటనారాయణ,వడ్డీ అకేష్ తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారత కోసమే జగనన్న కృషి

### వైసిపి పోలవరం ఇంచార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి వెల్లడి




**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మహిళా సాధికారత కోసమే జగనన్న సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ప్రతికుటుంబానికి ఆసరాగా ఉంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి తెల్లం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సొసైటీ వద్ద డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా చెక్కు పంపిణీ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో నవరత్నాలను పొందుపరిచి వాటిని అమలు చేసి మహిళల జీవితాలు మహారాణుల్లా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదీ అని కొనియాడారు. మహిళా సాధికారత కోసం అధిక శాతం రాష్ట్రంలోని పదవులను కట్టబెట్టిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. నవరత్న పథకాలలో అమలు -చేసిన పథకాలన్నీ మహిళలను అభివృద్ధి చేసేందుకు రూపొందించినవే అని ఒక్కొక్క పథకాన్ని వివరించి చెప్పారు. ఆయా పథకాల వలన మహిళలకు జరిగే మేలును అందరూ గుర్తించి రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకొని మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకుందామంటూ పిలుపునిచ్చారు.కల్లబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్షాల మాటలు అసలు నమ్మొద్దని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లంబాలరాజు నియోజకవర్గంలోని రహదారులన్నిటికీ అనుమతులు తీసుకున్నారని త్వరలోనే పూర్తి చేస్తారని వెల్లడించారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు రూ.3.12 కోట్ల చెక్కును అందజేశారు. అనంతరం గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకున్న రాజ్యలక్ష్మి కిడ్నీ బాధితురాలు గుడెల్లి భాగ్యం నివాసానికి వెళ్లి ఆమెను పలకరించి తామంతా కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. తొలిత గ్రామానికి వచ్చిన తెల్లం రాజ్యలక్ష్మి కి స్థానిక జగదంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పూలు చల్లుతూ తీన్మార్ డబ్బులతో పాదయాత్రగా సభ ప్రాంగణానికి కార్యకర్తలతో కలిసి ఆమె వెళ్లారు. జీలుగుమిల్లి మండల కార్యకర్తలు ఎంతో సమిష్టిగా ఉన్నారని ఆమె కొనియాడారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వి వెంకటేశ్వరరావు,మండల వైకాపా కన్వీనర్ సందా ప్రసాద్, సచివాలయ మండల కన్వీనర్ వనమా రామకృష్ణ, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్స పోచమ్మ, సర్పంచ్ చిర్రిజగదాంబ, డిఆర్‌డిఏ పీడి విజయరాజు, ఏపిఎంఏ రామారావు నాయకులు కక్కిరాల రాము ,కక్కిరాల చక్రి, కొప్పుల సత్యనారాయణ, బొంతు రవితేజ,బూరుగు ప్రేమ్ కుమార్, చిట్టి బొమ్మ శ్రీనివాస్, కుంజా చిన్న రాముడు, ఉప్పలరాంపండు, సూరిశెట్టి ఏసుబాబు, కుసుమ వెంకటేశ్వరరావు, కొఠారి వీర రాఘవులు, ఆరేటి సత్యనారాయణ, అల్లూరి రత్నాజీ, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం కృష్ణవేణి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేసిన వైసిపి

### కుల వృత్తులను గౌరవించి అండగా నిలుస్తాం.. నియోజకవర్గ బిసి ఆత్మీయ సదస్సులో జనసేన నేత బొలిశెట్టి..



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా త్వరలో బిసి ఐక్యతా భవనాన్ని నిర్మాణం చేస్తామని జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బొలిశెట్టి కార్యాలయ ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి సమావేశం బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వర్తనపల్లి కాశీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ ఇన్చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల కాలంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించకుండా బిసిలను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. పదవులు కేటాయించి దానికి సంబంధించిన నిధులు కేటాయించకుండా మభ్యపెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు సంబంధించిన సబ్ ప్లాన్ నిదులను ప్రక్కదోవ పట్టిస్తూ తీరని అన్యాయం చేసిందన్నారు. వచ్చే 2 సంవత్సరాల కాలంలో పట్టణంలో బిసి ఐక్య భవనాన్ని నిర్మాణం చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బహుజన కులాలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోలేదన్నారు. సామాన్య ప్రజలు నిత్యవసర ధరలు పెరిగి ఇబ్బందులు పడుతుంటే వైసివి ప్రభుత్వం సలహాదారులను నియమించుకుని వారికి కోట్లాది రూపాయలు దోచిపెట్టిందన్నారు. బిసిల్లోని కుల వృత్తులను గౌరవిస్తూ జనసేన పార్టీ వారికి అండగా ఉంటుందన్నారు. కాలానుగుణంగా వచ్చిన మార్పుల ప్రకాకం కులాలు వచ్చాయని అన్నారు. ప్రజలందరూ సమానమే అని వారంతా జనసేన పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బిసి నాయకులు అత్తిలి బాబి, కేశవభట్ల విజయ్, మల్లేశ్వరరావు, లోవరాజు,మట్టా రామకృష్ణ, మధులత, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.

## గారపాటి చౌదరిని గెలిపిస్తే ఏలూరు జిల్లా అభివృద్ధి



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** పదహారేళ్లగా సమాజ సేవ చేస్తున్న గారపాటి చౌదరిని ఎంపీగా ఎన్నుకుంటే ఏలూరు ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందటం ఖాయమని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెం మండలం వేగవరం, దేవులపల్లి, లక్కవరం గ్రామాల్లో బిజెపి నాయకులు గారపాటి చౌదరి తరుపున జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు పర్యటించి సందడి చేశారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించింది. మొదట వేగవరం గ్రామంలోని శ్రీ సరస్వతి స్కూల్ గ్రౌండ్లోలో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు చేయగా. సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలను స్థానికులను ఉర్రూతలూగించారు. ప్రముఖ సినీగేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని అదే పార్టీకి చెందిన గారపాటి చౌదరిని ఎంపీగా గెలిపించుకుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. చదువు విలువ తెలిసిన ఒక రైతు బిడ్డగా తపన ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థుల చదువుకు స్కాలర్షిప్ లను అందించడం, నీటి ఎద్దడి ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్లను అందించడం, మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు వంటివి ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత నిధులతో చేస్తున్న గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్నట్లయితే అభివృద్ధి చేసి చూపెడతారని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మోడీ ప్రభుత్వం పథకాల గురించి, గారపాటి చౌదరి సేవా కార్యక్రమాలు గురించిపలు ప్రశ్నలను స్థానికులను అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈకార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం రోడ్ల మండలం పారేపల్లి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తేవాలి

### -క్రీడాకారులకు జెసి ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచన



**భీమవరం,మేజర్‌న్యూస్ :** మంగళవారం జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి పోటీలుపై సంబంధిత అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. క్రికెట్,వాలీబాల్, బ్యాట్మెంటన్, కబడ్డీ, కోకో 5 రకాల క్రీడలకు పురుషుల నుండి 5 టీములు మహిళల నుండి 5 టీములు మొత్తం 114 మంది క్రీడాకారులు ఈనెల 9వ తేదీన విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.విశాఖపట్నంలో క్రీడాకారులకు వసతి,తదితర ఏర్పాట్లను ముందుగానే పరిశీలించుకోవాలన్నారు.

జిల్లా నుండి వెళ్ళుతున్న క్రీడాకారులు బాగా ఆడి ప.గో.జిల్లాకు రాష్ట్రస్థాయిలో పథకాలును సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ యం. రాజేష్,చీఫ్‌కోచ్ డా.యం దుర్గారావు,డిప్యూటీ తహశీల్దారు గ్రంధి పవన్, వివిధ క్రీడలకు సంబంధించిన టీమ్ లీడర్లు,తదితరులు పాల్గొన్నారు.



## తెరుచుకున్న సచివాలయ భవనం ప్రజలకు అందుతున్న సేవలు

**సూర్య కథనానికి స్పందించిన అధికారులు**

**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్:** ప్రజలకు సేవలు అందించేందుకు అధికారులు సచివాలయన్ని ఎట్టకేలకు తెరిచారు. లక్షలు వెచ్చించారు లక్ష్యాన్ని మరిచారు అనే కథనం సూర్యలో వచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కథనానికి అధికారులు స్పందించికాపవరం వద్ద సచివాలయాన్ని తెరిపించి ప్రజలకు సేవలు అందించేలా చర్యలు చేపట్టారు. సచివాలయం భవనాన్ని ప్రారంభించి నెలలు గడుస్తున్నా ఉపయోగం లేకుండా నిరుపయోగంగా ఉంది.ఈ విషయాన్ని సూర్యలో ప్రచురించడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రజలకు సేవలు అందించేందుకు కృషిచేసిన సూర్యని పలువురు అభినందించారు.

## గుడాల గోపిని సత్కరించిన సొసైటీ అధ్యక్షులు



**పోడూరు,మేజర్‌న్యూస్:**మండలం వేడంగి పెనుమదం జున్నూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా మాజీ ఎంపీటీసీ కలిదిండి గణపతి రాజు కొర్రపాటి వీరాస్వామి జక్కం శెట్టి అప్పాజీ రెండవసారి ఎంపికైన సందర్భంగా పాలకొల్లు వైయస్సార్సీపి ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావునీ శాలువా కప్పి పుష్పగుచ్చమిచ్చి సత్కరించారు, వైసిపి కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పివి రావు రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు గుమ్మాపు సూర్య వరప్రసాద్ సీనియర్ వైసీపీ నాయకుడు సిరి ఫ్లెక్సీ అధినేత గేదెల లక్ష్మణరావు పాలకొల్లు ఏం సి డైరెక్టర్ వడ్లపాటి సురేష్ వేడంగి సొసైటీ సభ్యులు ఆకుమర్తి సుగుణ రావు నేలపాటి రాజబాబు కోడూరు మండల వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు దిగమర్తి నాగరాజు నాగరాజు పెనుమతం గ్రామ అధ్యక్షులు గెద్దాడ వెంకటరమణా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల మయం చేసిన జగన్మోహన్‌రెడ్డి





**టిడిపి - జనసేన ప్రభుత్వంతోనే సుస్థిర పాలన**
**ఇళ్ల పట్టాలను డబ్బులకు అమ్ముకున్న వ్యక్తి రంగనాథరాజు**
**- మాజీ మంత్రి పితాని సత్యనారాయణ**

**పెనుగొండ,మేజర్‌న్యూస్:**ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన రాష్ట్రాన్ని అప్పులు మయంగా చేశారని మాజీ మంత్రి టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం పోడూరు మండలం మిని మించిలిపాడు, వెన్నపువారిపాలెం,పండిత విల్లూరులో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రలో మాజీ మంత్రి, టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ కు మహిళలు నీరాజనాలు పలుకుతూ హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు.ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్య కుమారి ఎంపీపీ నిధులను రెండు కోట్ల రూపాయల పనులతో స్థానిక శాసనసభ్యుడికి 80 లక్షలు ఇస్తే తప్ప పనులు ముందుకు జరగకుండా నిలుపుదల చేశారని ఆరోపించారు. స్థానిక శాసనసభ్యుడు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఇళ్ల పట్టాల 50 వేల రూపాయల 80వేల రూపాయల వరకు ఒక్కొక్క పట్టా అమ్ముకున్నారని డబ్బు కట్టిన తెలుగుదేశం సానుభూతిపరులకు నేటికీ పట్టాలు మంజూరైనప్పటికీ పట్టా ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఇసుక , మట్టి, బొండు మట్టి ద్వారా గోదావరి నది గర్భాన్ని ఇష్టారాజ్యం వచ్చినట్లు చేపట్టి కోట్ల రూపాయలు దోచుకున్న అవినీతి రారాజు రంగరాజని అన్నారు.ప్రజల వద్దకు వెళితే ప్రశ్నిస్తారని నెపంతో ప్రజల్ని తన వద్దకు రప్పించుకుంటున్నారని దమ్ము ధైర్యం ఉంటే ప్రజల్లోకి రావాలని సవాల్ విసిరారు.

**టిడిపి-జనసేన పార్టీలోకి చేరికలు..** ప్రజల వద్దకు పీతానిపాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఆచంట మండలం వెన్నపువారిపాలెంలో రోక్కాల ప్రశాంత్ పాతగొలుసు రాజేష్ వెన్నపు నాగరాజు కేసరిమిల్లి అఖిల్ రొక్కాల విజయబాబు కేసరమిల్లి నాగేశ్వరరావు వెన్నపు రవి పాతగొలుసు దుర్గాప్రసాద్‌పాతగొలుసు రత్నరాజు పాతగొలుసు సుబ్బారావు సాకా రమేష్ రొక్కాల దినేష్ లకు తెలుగుదేశం-జనసేన కండువా కప్పి పార్టీలోనికి మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆహ్వానించారు దళితులకు ఎస్సీ ఎస్టీ సప్లై అమలు చేస్తామని వైయస్ జగన్మోహన్ రెడ్డి రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేసే బాధ్యత జనసేన టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మండలకార్యదర్శిబొక్కా సూర్యనారాయణ , మినిమించిలిపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు నెక్కంటి సత్యనారాయణ కార్యదర్శి బొల్లా నాగేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ రుద్దరాజు రమేష్ రాజు రుద్రరాజు సీతారామరాజు(రవిరాజు) నియోజవర్గ టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు మాజీ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ నియోజకవర్గ ఐటిడిపి క్లస్టర్స్ ఇంచార్జ్ గణపతినీడి రాంబాబు పండిత విల్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు నామాల శ్రీనివాస్ పొట్ల సుబ్రహ్మణ్యం మానుపాటి సత్తిబాబు పోడూరు జనసేన మండల అధ్యక్షులు రావి హరీష్ బాబు ,మండల ప్రధాన సెక్రటరీ పితాని చిట్టిబాబు జనసేన మినమించిలిపాడు అడపాకరమేష్,నాని,పండిత విల్లూరు జనసేన నాయకులు లింగొలుశ్రీను ,బొక్కా చిట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాదాత అద్దేపల్లికి నివాళులు

**పాలకొల్లు ,మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే, విద్యాదాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి విగ్రహానికి ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు, పుర ప్రముఖులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన 125వ జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు ప్రతి నెల ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడునిర్వహించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా పెచ్చేట్టి బాబు మాట్లాడుతూ ప్రతి నెల ఆరో తేదీన ఘనంగా వేడుకలు జరపాలని అనుకున్నా.. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున ఎమ్మెల్యే రామానాయుడు అందుబాటులో లేరన్నారు.సమావేశాలు ముగిసిన తర్వాత స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలు జరుగుతాయని తెలిపారు.ఈ సందర్భంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలు దివ్యాంగులకు సేవా కార్యక్రమంతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని బాబు వివరించారు.

ఈ కార్యక్రమంలో అద్దెపల్లి మోహన్ దాస్ గుప్తా రేపాక ప్రవీణ్ భాను బుద్ధ రామకృష్ణ ప్రసాద్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు గాదె సుబ్బారావు పొట్నూరు శ్రీనివాస్ రావు అప్పారావు ధనాని సూర్య ప్రకాష్ బందెల భాస్కరరావు మీసాల రామచంద్రరావు బూరాబత్తుల రాంబాబు మల్లంపల్లి పక్కీర్ బాబు బోరా నరేష్ చిప్పాడ రిషియేంద్రరావు రఘు మండ వెంకటరమణ కొల్లు కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి



**భీమవరం,మేజర్‌న్యూస్ :**మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబరులో ధాన్యం కొనుగోలు ప్రక్రియ,రైసు మిల్లుల నుండి రైతు భరోసా కేంద్రానికి పంపవలసిన గోనెసంచులు,రైతులకు ఇవ్వాల్సిన గోనే సంచులు, రైతు భరోసా కేంద్రంలో గోనే సంచుల నిల్వలుపై సంబంధిత అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ గత ఏడాది పంట కాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను, చెల్లించ వలసిన బకాయిల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రైసు మిల్లర్స్ ద్వారా ఎన్ని గోనే సంచులు వచ్చాయి,వచ్చినవి ఎన్ని వినియోగించడం జరిగిందని ఆయన అడిగి తెలుసుకున్నారు. గోనే సంచులు పెండింగు లేకుండా చూడాలని,ఏ ఒక్కరైతు పిర్యాదు చెయ్యకుండా చూసుకోవలసిన భాధ్యత సంబంధిత అధికారుల దేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు, డియస్ వో యన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు,జిల్లా వార్డు,గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు,ఏయస్ వో యం.రవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ శ్రీనివాస్‌కు పీహెచ్‌డి ప్రదానం

**చైర్మన్ వెంకట్రావు వెల్లడి**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:**మండల పరిధి గోపాలపురం శివారులో గల ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బిఎస్ అండ్ హెచ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలంది స్తున్న డి శ్రీనివా సులకు గుంటూరు సమీపంలో గల ఆచార్య నాగార్జున యూనివ ర్సిటీచే పీహెచ్డీ డిగ్రీ ప్రధానం చేసినట్లు మంగళవారం కళాశాల చైర్మన్ డాక్టర్ రావి వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గణిత శాస్త్రభాగం, విశ్రాంత ఆచార్యులు ఆచార్య భవనారి సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రాపర్టీస్ ఆఫ్ లైన్ గ్రాఫిక్స్ అండ్ ఫైమ్ గ్రాఫిక్స్ బేస్డ్ ఆన్ అసోసియేటివ్ రింగ్స్ అను అంశంపై పరిశోధన కావించారని, తన పరిశోధనలో శ్రీనివాసులకు 20 పరిశోధన పత్రాలను వివిధ జాతీయ,అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా'సి.నాగ భాస్కర్, అకాడమిక్ డైరెక్టర్ డా'.సాంబశివరావు, అడ్మిన్ డైరెక్టర్ డా ' జి.రోశయ్య, గణిత శాస్త్రవేత్త విభాగాధిపతి డా 'ఎం బాబు ప్రసాద్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొని శ్రీనివాసరావు అభినందించారు.

## మొగల్తూరు మండలం నుండి జనసేనలో చేరికలు



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :**మండలం నుంచి జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై కేపీ పాలెం నార్త్ గ్రామానికి చెందిన గన్నాబత్తుల వెంకటేశ్వరరావు, కందులపాటి రాధాకృష్ణ వారి అనుచరులు దాదాపుగా 20 మంది, అలాగే మెట్టిరేవు గ్రామానికి చెందిన చిలకలపూడి ప్రసాద్, బొడ్డు బాలు, పి అయ్యప్ప, బి మహేష్, బి నారాయణ, బి రూపతి, బి నాగమల్లి, బి శేఖర్, పి సత్యనారాయణ, బి పండు, ఎస్ వంశీ, బి మోహన్, బి రాజు, బి కిరణ్, బి గోపి, బి గోపాలం, బి స్వామి, పి ప్రసాద్, బి అంజి, బి సత్య, బి సోంబాబు, బి ఏసు, బి వెంకటేష్, బి త్రినాథ్, బి స్వామి, బి నరసింహం, బి సత్యనారాయణ అలాగే దాదాపుగా 50 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్‌ఆధ్వర్యంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. మంగళవారం జరిగినఈ కార్యక్రమంలో బొమ్మిడి సునీల్, గంటా కృష్ణ, ఉప్పులూరి రాంబాబు, కందులపాటి రామకృష్ణ, బొడ్డు త్రిమూర్తులు, అందే రంగబాబు, పోతాబత్తుల శ్రీనివాసరావు, పోతాబత్తుల పెద్దిరాజు తదితరులుపాల్గొన్నారు.

## ముదినేపల్లి తాహసిల్దారుగా ఎస్ఎల్ఎన్ కుమారి, ఎంపిడివోగా గంగాధరరావు





**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి తాహసిల్దారుగా శిష్ట లక్ష్మి నరసకుమారి రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కాకినాడ జిల్లా సామర్లకోట తాహసిల్దారుగా పనిచేసి ఎన్నికల బదిలీపై ఇక్కడికి వచ్చారు. ముదినేపల్లిలో తాహసిల్దారుగా పనిచేసిన కే.శ్రీనివాస్ బదిలీపై పశ్చిమగోదావరి జిల్లా ఉండి కార్యాలయానికి వెళ్లారు. ఎంపీడీవోగా గంగాధరరావు ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన పి.మల్లేశ్వరి గుంటూరు జిల్లా పెదకూంపాడు బదిలీ అయ్యారు. తాహసిల్దారును రెవెన్యూ కార్యాలయ సిబ్బందిఎంపీడీవోనుమండలకార్యాలయంసిబ్బంది అభినందించారు.

## చింతమనేని అరెస్ట్ చేయాలి..జర్నలిస్టులు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** జర్నలిస్టులపై దాడి చేసి సెల్ ఫోన్ తీసుకున్న చింతమనేని ప్రభాకర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి జర్నలిస్టులు డిమాండ్ చేశారు.మంగళవారం చింతమనేని అరెస్ట్ చేయాలని జీలుగుమిల్లి మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం చింతమనేని అరెస్ట్ చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ చింతలపూడిలో జరిగిన రా కదలిరా టిడిపి సభలో సీనియర్ జర్నలిస్టులు శంకర్రావు, రమణరావు లపై దెందులూరు మాజీ ఎమ్మెల్యే దాడి చేసి సెల్ ఫోన్లు లాక్కోవడం సిగ్గుచేటు అన్నారు. చింతమనేని చర్యను తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే అయి ఉండి ప్రజాస్వామ్యంలో ఇటువంటి దారుణాలు చేయడం సిగ్గుచేటు చర్యకు పాల్పడ్డారని విమర్శించారు. చింతమనేని అరెస్ట్ చేసి జర్నలిస్టు సెల్ ఫోన్లు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎన్‌వి అప్పారావు, బొంతు రామారావు, బొంతు రామకృష్ణ, కొప్పుల సాయి,నక్క శ్రీను, బట్టు సందీప్, కడిమిసాయి కుమార్, ప్రసాద్, పోసి రావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వై.యన్.కళాశాలలో ఓరియంటేషన్ ఆన్ సబ్జెక్ట్‌పై సదస్సు

**నర్సాపురం,మేజర్‌న్యూస్:**స్థానిక శ్రీ వై. యన్. కళాశాల పి.జి . సెమినార్ హాల్‌లో మంగళవారం "ఓరియేటేషన్ ఆన్ సబ్జెక్టు ఎక్స్పర్ట్ గ్రూప్స్" అనే అంశముపై సదస్సు జరిగింది.మంగళవారం జరిగిన ఈ సదస్సు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ఉన్నత్ భారత్ అభియాన్ రీజినల్ కోఆర్డినేటర్ డా.బి.పావని, ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడారు. డా.బి.పావని మాట్లాడుతూ "గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించడమే ఉన్నత్ భారత్ అభియాన్ ముఖ్య ఉద్దేశ్యమని, దీనిలో ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందిస్తూ, శాస్త్రీయ పద్ధతిలో గ్రామాల అభివృద్ధిలో భాగంగా, మౌలిక సదుపాయాల కల్పన, మానవ వనరుల అభివృద్ధి, జీవన అవకాశాల మెరుగు వంటి లక్ష్యాల సాధనకు, గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడటంలో ఉన్నత్ భారత్ అభియాన్ తో దోహదం చేస్తుందని,అన్నారు. కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామకృష్ణకు, యన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. యాకోబ్‌కు, బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.శాంతికి ఉన్నతి భారత్ అభియాన్ ద్వారా ప్రాజెక్ట్స్ ఇవ్వటం జరిగిందని, ఈప్రాజెక్ట్స్ అధ్యయనం చేయడం ద్వారా నరసాపురం పరిసర గ్రామాలలోని మౌలిక సదుపాయాల గురించి, శానిటేషన్, మంచినీటి సదుపాయాలు, నవకల్పనలు మానవ వనరుల అభివృద్ధి, నైపణ్యాన్ని పెంపొందించుకోవటానికి గలఅవకాశాలను, జీవన అవకాశాల వంటి వాటిపై అద్యయనం చేసి సమగ్ర నివేదికను మాకు అందిస్తారని" అన్నారు. ఈ కార్యక్రమం నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ జి. నాగరాజు పర్యవేక్షణ లో జరిగినది. ఈ సందర్భంగా శ్రీ వై.యన్.కళాశాల సెక్రటరీ అండ్‌కరెస్పాండంట్ డా.చినమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ ఉన్నత్ భారత్ అభియాన్ ద్వారా కళాశాలకురీసెర్చ్‌ప్రాజెక్ట్స్ వచ్చినందుకు ఆనందాన్ని తెలియ పరిచారు.కళాశాల ప్రిన్సిపల్ డా.చింతపల్లి కనకారావు, పి జి డైరెక్టర్ డా. ఎన్. చింతారావు, కళాశాల ఇంచార్జ్ డైరెక్టర్ డా. ఆర్. పార్ధసారధి, వైస్ ప్రిన్సిపల్ బెజవాడ వెంకటరత్నం, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా ఎం.మాణిక్యరావు,హెచ్.ఆర్ డి సెంటర్ డైరెక్టర్ డా.చినిమిల్లి శ్రీనివాస్, డా.అందే వెంకట రమణ, జి. రంగబాబు, కె.స్రవంతి, ఇంటి ప్రభాకర్ రావు, కోరళ్ళ కల్పనా,కోటిపల్లిగీత,గ్రంధి రూపాంజని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విధార్ధులు పాల్గొన్నారు.



## పెదవేగి తహసీల్దారుగా సూర్యప్రభ బాధ్యతల స్వీకరణ





**పెదవేగి, మేజర్‌న్యూస్:** పెదవేగి తహసీల్దారుగా ఎం.సూర్యప్రభ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.కాకినాడ కలెక్టరేట్ సూప రిండెంట్గా పనిచేస్తున్న సూర్యప్రభ ఎన్నికల బదిలీల్లో భాగంగా, పెదవేగి వచ్చారు. ఇప్పటివరకు పెదవేగి తహసీల్దారుగా పనిచేసిన ఎన్. నాగరాజు మన్యం జిల్లాకు బదిలీ అయ్యారు. తహసీల్దారు. బాధ్యతలు స్వీకరించిన సూర్యప్రభకు డిప్యూటీ తహసీల్దారు భ్రమరాంబ, ఆరిఐ రామకృష్ణ, సర్వేయర్ సత్యనారాయణమూర్తి, కార్యాలయ సిబ్బంది,వీఆర్వోలు, వీఆర్ఎలు పుష్పగుచ్చం అందించి. అభినందించారు.

# మాజీ ఎంఎల్ఏ చింతమనేనిపై చర్యలు తీసుకోవాలి

**జర్నలిస్టుల డిమాండ్- ఏపి డబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో నిరసన**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ చింతలపూడిలో సోమవారం నిర్వహించిన రా.కదలిరా.కార్యక్రమంలో న్యూస్ కావరేజీ కోసం ఆ పార్టీ వారే తీసుకు వెళ్లిన మీడియా ప్రతినిధుల పై దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దౌర్జన్యం చేసి వారి ఫోన్లు లాక్కుని మీ దిక్కున్న చోట చెప్పుకొమ్మని బెదిరింపు ధోరణిలో ప్రవర్తించడం పట్ల మీడియా అసోసియేషన్ లు,వివిధ ప్రజా సంఘాలు,రాజకీయ పక్షాలు మంగళవారం తీవ్ర నిరసన తెలిపారు.జంగారెడ్డిగూడెంకు చెందిన ఆంధ్ర ప్రభ స్టాఫ్ రిపోర్టర్,ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ స్టేట్ సెక్రటరీ కె.ఎస్‌శంకర రావు,వార్త దిన పత్రిక స్టాఫ్ రిపోర్టర్ ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.వి రమణారావు విధినిర్వాహణలో భాగంగా చింతల పూడి సభ వద్ద ఫోటోలు తీస్తుండగా చింతమనేని, ఆయన అనుచరులు వారి వద్ద గల సెల్ ఫోన్‌లు దౌర్జన్యం చేసి బలవంతంగా లాక్కు పోయిన సందర్భంగా జంగారెడ్డిగూడెం డిఎస్ పి ధనుంజయుడుకి,ఆర్ డి ఓ అద్దయ్యకు ఫిర్యాదు చేశారు. జంగారెడ్డిగూడెం డివిజన్ మీడియా సెల్ ఆధ్వర్యంలో పట్టణంలో డీఎస్‌పిని కలిసి న్యాయం చేయాలని ఇద్దరు సీనియర్ జర్నలిస్టుల పట్ల అనుచితంగా ప్రవర్తించి వారి సెల్ ఫోన్లు బలవంతంగా లాక్కుని వారిని రోజంతా ఇబ్బందులకు గురి చేయటాన్ని తప్పు పట్టారు.వారెల్లి రిక్వెస్ట్ చేసినా బూతులు తిట్టి తరిమేసారని తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో డివిజన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో చింతమనేని ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. మీడియా నిర్వహించిన మానవహారం నిరసన కార్యక్రమంలో జేడీపీటీసీ మెంబర్ పోలీనాటి బాబ్జి,పట్టణ ఛాంబర్ ఆఫ్ కామార్స్ చైర్మన్ వందనపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టుల పై దాడి గర్హనీయం అని ఖండించారు. అనంతరం ఆర్‌డిఓ కె అద్దయ్యకు మీడియా అందరూ వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని కాలేజీ అధినేత డా.అలుగు ఆనంద శేఖర్, బిజెపి ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లకనవరపు భోగేశ్వర రావు బాధిత జర్నలిస్టులు రమణారావు,శంకరరావు ఎపియుడబ్ల్యూజె నేతలు సీనియర్ జర్నలిస్టు డివిభాస్కర్,వి.శ్రీనివాస్,కె.శ్రీనివాస్,దుర్గా రావు,ఫెడరేషన్ నేతలు గొల్లమందల శ్రీనివాస్, పి ఎన్వీ రామారావు,నానాజీరావు,కడిమి రాజేష్,అచ్యుత సూర్య,గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గృహా నిర్మాణశాఖ ఇంచార్జ్ పిడిగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా గృహ నిర్మాణ శాఖ కార్యాలయం నందు ఇంఛార్జ్ ప్రాజెక్టు డైరెక్టరుగా ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇంఛార్జ్ పిడిగా పనిచేసిన డా.ఆర్సీ ఆనంద్ కుమార్ కృష్ణా జిల్లా పరిషత్తు డిప్యూటీ సిఇవోగా బదిలీ అయ్యారు.జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టరుగా పదవీ బాధ్యతలు చేపట్టిన కానాల సంగీత్ మాధుర్‌కు గృహ నిర్మాణ శాఖ ఇఇ బి.వెంకట రమణ,డిఇలు జి.పిచ్చియ్య,పి.శివరామ రాజు, సహాయ ఇంజనీర్లు,సిబ్బంది ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# సరైన ప్రణాళికతోనే అభివృద్ధి సాధ్యం

**డిపిఓ శ్రీనివాస్ విశ్వనాథ్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**సరైన ప్రణాళికా బద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లాపంచాయితీ అధికారి డిపిఆర్ సి వైస్ప్రిన్సిపల్ తూతికశ్రీనివాసవిశ్వనాథ్ పేర్కొన్నారు స్థానిక జిల్లాట్రైనింగ్ సెంటర్ నందు ఉమ్మడిపశ్చిమగోదావరిజిల్లాలోని పంచాయితీ అధికారులు శిబ్బందికి పంచాయితీల అభివృద్ధిప్రణాళికలు అనేఅంశంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్నిఎపిఎస్ ఐఆర్ జాయింట్ డైరెక్టర్ వై దోసిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపిఓ శ్రీనివాస్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజలకష్టార్జితంగాపన్నులుతదితరరూపాల్లో ప్రభుత్వఖజానాకుజమయ్యే ప్రజా ధనాన్ని తిరిగి ప్రజలభాగస్వామ్యంతో ప్రజలఆకాంక్షలకు అనుగుణంగా ఖర్చుచేయాలన్నారు.బడ్జెట్ రూపకల్పన దగ్గరనుంచి కార్యచరణ వరకు ప్రణాళిక బద్ధంగా ఉన్నప్పుడు సత్ఫలితాలు ఇస్తానని ఆయన పేర్కొన్నారు గ్రామీణ ప్రజలకు లో 65 శాతం పేదరికంలో ఉన్నారని ప్రజల కోసం ప్రభుత్వాలు అమలు చేస్తే పాలసీలు పథకాలు క్రింది స్థాయి వరకు అందుతున్నాయా లేదా అనేది తెలుసుకునేందుకు ఈ ప్రణాళికలు దోహదపడతాయన్నారు పంచాయతీ బోర్డు నిర్ణయాలు అమలు చేసే క్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక పాత్ర ఉందన్నారు ప్రణాళిక అమలులో కార్యదర్శి సమయస్ఫూర్తిని విజ్ఞతను ప్రదర్శించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంచాయితీ అభివృద్ధి ప్రణాళికను పారదర్శంగా తయారు చేయాలని ప్రజల భాగస్వామ్య విధానంతో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు ప్రజా ప్రణాళిక ఉద్యమం ఒక బలమైన వ్యూహంగా పనిచేస్తుందని సూచించారు డిపిఆర్‌సిడిటి యం.జి ప్రసంగరాజు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల ప్రాధాన్యత ప్రజా ప్రణాళిక ఉద్యమం నేపథ్యంలో లక్ష్యాలు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం గ్రామసభల నిర్వహణ వార్డు మహిళా బాలసభల ప్రాధాన్యత ప్రణాళిక తయారీ కార్యాచరణ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై ఇటిసిలు పి.శ్రీనివాసరావు వి.వెంకటేశ్వర్లు జిల్లాట్రైనింగ్ మేనేజర్ ప్రసంగిరాజులు శిక్షణ నిచ్చారు.

## పాఠశాల విద్యాభ్యాసం పరిశీలిస్తున్న మండల విద్యాధికారి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ నెల 9వ తేదీన నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని భీమడోలు మండల విద్యాధికారి -రెండు భాస్కర్ కుమార్ కోరారు. ఆయన మంగళవారం పొలసానిపల్లి గ్రామంలోని ఎంపిపి ప్రాథమిక పాఠశాల నెంబర్ ఒకటి ,రెండు లను సందర్శించారు. వివిధ అంశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. విద్యార్థులు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలలోనే స్వీకరించే విధంగా పదార్థాలను తయారు చేయాలని సూచించారు. దీని వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించాలని కోరారు. ఆ తరువాత నాడు -నేడు పనుల ప్రగతి, పాఠశాలల్లో అందుబాటులో ఉన్న కనీస సౌకర్యాలు, అకాడమిక్ అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి ,మోహన్రావు పాల్గొన్నారు.



## ప్రజా పంపిణీల్లో కందిపప్పు ఎక్కడ?

ఏలూరు కార్పొరేషన్,మేజర్ న్యూస్ : పౌర సరఫరా సంస్థలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక అన్నే వెంకటేశ్వర భవనంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు జీవరత్నం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ పౌర సరఫరాల సంస్థ ద్వారా పేదలందరికీ రేషన్ ఇవ్వడంలో జిల్లా అధికారులు వైఫల్యం చెందారని విమర్శించారు.పౌరసరఫరాల సంస్థలో అవినీతి తాండవిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు కందిపప్పు,గోధుమపిండి సక్రమంగా ఇవ్వడం లేదని మండపడ్డారు.ఆహార భద్రత చట్టాన్ని తుంగలోకి తొక్కి నిత్యవసరాలను అక్రమ దారులకు కట్టబెట్టే ప్రయత్నం జిల్లా పౌరసరఫరాల సంస్థ చేస్తుందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రవి,తామ ముత్యాలమ్మ,మడకం సుధారాణి, జిల్లా కమిటీ సభ్యులు అందుగుల ప్రభాకర్, యాగంటి సీత,దాసు, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందజేత



ఏలూరు, మేజర్‌న్యూస్: ఏలూరు స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మహిళా వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్టేడియంలో వివిధ ఆటల పోటీలకు శిక్షణ పొందుతున్న స్పోర్ట్స్ హాస్టల్ విద్యార్థులు బయట జంక్ ఫుడ్ తినకుండా , అమ్మచే కమ్మని పౌష్టిక ఆహారాన్ని పిండి వంటలను చేయించి వారికి తినిపించడం జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యమని, తిండి కలవారే కండ కలవారిని చిన్ననాటి నుండే పిల్లలకు బలమైన ఆహారాన్ని అందించాలని సదుద్దేశంతో ఈకార్యక్రమం చేపట్టామని మహిళ అధ్యక్షురాలు కర్రీ అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మేరీ మాణిక్యం, ట్రెజరర్ రామ్ సత్యవతి, పద్మావతి, శ్రీ లక్ష్మీ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:కార్మికవ్యతిరేక,రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏ.ఐ.టి.యు.సి. తాడేపల్లిగూడెం ఏరియా కమిటీ సమావేశం కార్మికులకు విజ్ఞప్తి చేసింది. సమావేశం సిపాయిపేట భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో సోమవారం జరిగింది. అధ్యక్షత వహించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే నాలుగు కార్మిక కోడ్ల ను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు , కనీస పించను 12 వేల రూపాయలు ఇవ్వాలని , సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక, రైతుసంఘాల సంయుక్త కార్యాచరణ వేదిక పిలుపు మేరకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన జాతీయస్థాయిలో సార్వత్రిక సమ్మె జరుగుతుందని, అనుబంధ కార్మిక సంఘాలన్నీ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

ఎ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజుమాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక,కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని, వాటిని ప్రతిఘటించాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, ఏటా రెండువందల రోజులపని కల్పించాలని, రైతులు ఉత్పత్తి చేసే పంటలకు లాభదాయకమైన ధరలు చెల్లించాలని కోరుతూ వ్యసాయ కార్మికులు, రైతులు ఫిబ్రవరి 16 సమ్మెలో పాల్గొంటున్నారని అన్నారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పడాలశ్రీనివాస్,కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, విజయదుర్గా భవననిర్మాణ కార్మికసంఘం కార్యదర్శి గోపిసెట్టి నాగచంద్ర రావు, అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సత్తిసెట్టి అప్పలరాజు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యనిర్వాహకఅధ్యక్షురాలుమండేల్లి జయసుధ తదితరులు మాట్లాడారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు తాడికొండ కనకమహాలక్ష్మి ,యూనియన్ కార్యదర్శి అల్లం వీరవెంకటలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శి మండేల్లీ సత్యనారాయణ నాయకులు అల్లం నరేంద్ర,రౌతు రాజేష్, శివశంకర్, మాదాసు సత్య నారాయణ, ఆంజనేయులు,కోడ్ సాయి బాలాజీ,ఎం. చంద్రశేఖర్, బి.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కునూరులో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



కుకునూరు,మేజర్ న్యూస్ :దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా గోకుల తిరుమల పారిజాత గిరి వే0కటేశ్వర స్వామి దేవస్థానం పర్యవేక్షణలో కుక్కునూరు గ్రామంలో పాత రామాలయం వద్ద శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు .విశేష సంఖ్యలో భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు .పారిజాత గిరి ఆలయం నుంచి తీసుకొని వచ్చిన కళ్యాణమూర్తులకు పారిజాత గిరి దేవస్థానం ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులుఆధ్వర్యంలో భక్తుల గోవింద నామ స్మరణలతో మంగళ వాయిద్యములతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో కుక్కునూరు సమీప గ్రామభక్తులుఈకళ్యాణోత్సవాన్ని వీక్షించారు. అనంతరం భక్తులందరికీ పారిజాత గిరి శ్రీనివాసుని ప్రత్యేక లడ్డు ప్రసాదము మరియు కల్యాణ అక్షతలు వినియోగం జరిగినది. తరువాత కుక్కునూరు భక్తుల సహకారంతో అన్న ప్రసాద వితరణ జరిపించారు. కార్యక్రమం ఏర్పాట్ల ను గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మానీకల రాంబాబు, స్థానికరామాలయంకమిటీసభ్యులు పర్యవేక్షించారు.

## ఓల్డ్ రికార్డు సాధించిన న్యూ జనరేషన్ విద్యా సంస్థ



ఏలూరు విద్యా విభాగం,మేజర్ న్యూస్: రథ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డు వారి చేతులమీదుగా బెస్ట్ స్కూల్ అవార్డ్ తో పాటు విద్యారత్న అవార్డ్ పొందిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం రోజున దేశభక్తి పై జరిగిన ఈవెంట్‌లొ 23 స్కూల్స్ వివిధ రాష్ట్రాల నుండి పాల్గొనగా అందులో న్యూ జనరేషన్ హై స్కూల్ ఎంపిక చేసారు.రాబా మీడియా అవార్డ్ వేదిక చెన్నై లొ ఈ జ్ఞాపిక ను న్యూ జనరేషన్ ఐకాన్ ప్రిన్సిపాల్ కుమారి ఎన్.వందన స్టెల్లా పొందడం జరిగంది అని న్యూ జనరేషన్ స్కూల్ డైరెక్టర్ ఎన్ఆర్‌కెపి ప్రసాద్ తెలియచేశారు. 23 సంవత్సరాల అనుభవానికి తగిన గుర్తింపు పొందినందుకు విద్యాసంస్థ అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## మార్చి 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్



ఏలూరు,మేజర్‌న్యూస్ :జాతీయన్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం మార్చి 9వ తేదీన దేశ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని. ఈ సందర్భంగా ఏలూరు కోర్టు పరిధిలోని పోలీ స్ శాఖతో మంగళవారం న్యాయ సేవాధికారి సంస్థ భవనంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ సమా వేశం నిర్వహించార. ఈ సమావేశం నందు ఏలూరు కోర్టులకు సంబంధించి క్రిమినల్ కేసుల పరిష్కారం నిమిత్తం చర్చించడం జరిగిందని,పోలీసు కేసులు 378 రాజీయోగ్యమైన కేసులుగా గుర్తించడం జరిగిందని,ఈ కేసులు ఏలూరులోని వివిధ కోర్టులో పెండింగ్ ఉన్నాయని కావున కక్షిదారులు రాజీయోగ్యమైన అన్ని కేసులలో సంబంధిత కోర్టుల ద్వారా గాని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా కానీ రాజీ చేసుకొనుటకు ప్రి లోక్ అదాలత్ సీటింగ్స్ ను ఉపయోగించుకుని కేసుల సత్వర పరిష్కారం చేసుకోవాల్సి ఒదిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తెలియజేశారు.

## ప్రజలను మభ్యపెట్టేందుకు శంకుస్థాపనలు

**-10 లోపు పనులు ప్రారంభించకపోతే శిలా ఫలకాలు తొలగిస్తాం**



ఏలూరు,మేజర్‌న్యూస్ : గడచిన నాలుగేళ్ళ పది నెలల్లో ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఎటు వంటి అభివృద్ధి జరగ లేదన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేని ఎమ్మెల్యే ఆళ్లనాని ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు శంకుస్థాపనల పేరుతో శిలాఫలకాలను ఏర్పాటుచేస్తున్నారంటూ ఏలూరు టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల ఏలూరు నగరంలో పలు అభివృద్ధి పనులకు వేసిన శిలా ఫలకాలను టీడీపీ నాయకులు సందర్శించారు. పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు అంటూ ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ గత నెల 6వ తేదీ నుంచి ఈ నెల 1తేదీ వరకు 24 శిలా ఫలకాలు ఆవిష్కరించారని,అయితే ఈ పనులన్నీ ఎప్పుడు ప్రారంభిస్తారు, కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారా తదితర వివరాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నెల 10వ తేదీ లోపు పనులు ప్రారంభించని పక్షంలో ఆ తర్వాత శిలా ఫలకాలను తామే తొలగిస్తామన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో కుటుంబ విలువల కోసం చర్చ





భీమడోలు,మేజర్ న్యూస్ : విద్యార్థులు తమ కుటుంబ విలువలను కాపాడుకోవడం ద్వారా లక్ష్యసాధనకు మరింత చేరువవ్వుతారని భీమడోలు శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ డి సోహిని అన్నారు. పాఠశాలలో కుటుంబ విలువల ప్రాముఖ్యతను వివరించే క్రమంలో ఫ్యామిలీ పెస్ట్-2024- కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కుటుంబ విలువల ప్రాముఖ్యత కాపాడుకోవటంలో నమ్మకం ,బాధ్యత ,బంధం ,అవగాహన ,నిజాయితీ, ప్రేమ ,సంరక్షణ, గౌరవం కాపాడుకోవడం వంటి అంశాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించడంతోపాటు వారి పెద్దలకు సైతం గౌరవం ఇవ్వాలని, వారి సలహాలు సూచనలు పాటించాలని కోరారు. అనంతరం విద్యార్థులు కార్యక్రమంలో భాగంగా తమ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను సత్కరించారు వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి.

## సీనియర్ పాత్రికేయులకు పాలకొల్లు ప్రెస్‌క్లబ్‌చే పెన్షన్



పాలకొల్లు, మేజర్ న్యూస్: పాలకొల్లు ప్రెస్ క్లబ్ లో 62 సంవత్సరాల వయసు దాటిన సీనియర్ పాత్రికేయులకు ప్రతి నెల వెయ్యి రూపాయలు చొప్పున పెన్షన్ సదుపాయం అమలు జరిపేందుకు స్థానిక సంఘ భవనంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ అధ్యక్షత వహించారు. తొలిగా సీనియర్ పాత్రికేయుడు వీరా సత్యంకు అందజేస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మరో వెయ్యి రూపాయలను ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు విన్నకోట వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వెంకట రమణ అందించారు. ఆయన మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధితోపాటు సభ్యుల సంక్షేమం దిశగా మా కమిటీ పని చేస్తుందని వెల్లడించారు. ఇప్పటికే సభ్యులకు రూ పది లక్షల ప్రమాద బీమా చేయించామని, అవసరమైన వారికి వైద్యానికి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి సభ్యుడు పుట్టినరోజును జరుపుకుంటున్నామని తెలిపారు. త్వరలో ప్రెస్ క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు సమావేశం తీర్మానించింది. సంఘ ఆదాయం, ఖర్చులను కోశాధికారి తోట రాంబాబు వివరించగా, అజెండాలో అంశాలను ప్రధాన కార్యదర్శి ఎం.ఎన్.వి సాంబశివరావు ప్రవేశపెట్టగా సమావేశం ఆమోదించింది. ఐజేయు సభ్యులు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ భవన విస్తరణతో పాటు సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ స్థలంతో పాటు భవన నిర్మాణానికి ముఖ్య పాత్ర వహించిన ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, స్వర్గీయ విన్నకోట వెంకటేశ్వరరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచన చేశారు. ప్రెస్ క్లబ్ కార్యవర్గంలో నూతన ఉపాధ్యక్షులుగా బి వి. వి సత్యనారాయణ, కే శాంతారామ్, సహాయ కార్యదర్శిగా రాపాక రవిబాబు, ఈసీ మెంబర్ గా తాళ్ల రాఘవ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సమావేశం అభినందించింది. ముత్యాల శ్రీనివాస్, కే శాంతారామ్, అడ్డాల నరేష్ ల పుట్టినరోజు సందర్భంగా ప్రెస్ క్లబ్ సాలువ కప్పి సత్కరించింది. వీరు కేక్ కోసి అందరికీ పంచారు.సమావేశంలో ఏపీడబ్ల్యూజే చిన్న పత్రికల సంఘ అధ్యక్షుడు కాగిత సూర్యనారాయణ, సభ్యులు పీటి వెంకటేశ్వరరావు, మండెల అప్పలరాజు, జి ఉదయ్ భాస్కర్ ,కూనపురెడ్డి చిన్ని, తమ్మినీడి మురళి, పోకల నరేష్ , ఏడుకొండలు, జివిఎస్ సత్యనారాయణ, కే రాజగోపాల్, వి ఏ భాను ప్రసాద్, సిహెచ్ సూర్యనారాయణ,ఏ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సెల్ ఫోన్లు తీసుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే చింతమనేని వైఖరికి నిరసన



ఏలూరు,మేజర్‌న్యూస్:చింతలపూడిలో సోమవారం జరిగినతెలుగుదేశం పార్టీ “రా కదలి రా” సభ సందర్భంగా జంగారెడ్డిగూడెం నుండి వార్తల కవరేజ్ కి వచ్చిన ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,సీనియర్‌జర్నలిస్ట్ కె ఎస్ . శంకరరావు, సీనియర్ జర్నలిస్ట్ రమణారావుపై దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అతని అనుచరులు దాడి చేసి ఘటనను ఏపీడబ్ల్యూజేఎఫ్ తీవ్రంగా ఖండించింది. కవరేజ్ కి వచ్చిన వారి సెల్ ఫోన్లను లాక్కొని తీవ్ర పదజాలముతో చింతమనేని దుర్భాషలాడారని,మీడియా పై జరిగిన దాడిని ఖండిస్తూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ పి కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ కి మంగళవారం వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు కె.బాలశౌరి, ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ డి జబీర్, వై వి హరీష్, ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు పి.గంగరాజు, శేఖర్, కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి బి. విజయ్ కుమార్, దాస్, మిల్టన్, స్టాలిన్, ప్రతాప్, సజ్జి , బాబ్జి ,దండే దొరబాబు, జయరాం, తదితర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## రైతుల తోటలలో గడ్డివాములు దగ్ధం





ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: మండలంలోని యం.నాగులవల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తిలు వివిధ రైతుల పొలాల్లోని ఆరు ఒట్టిగడ్డి మెట్లను గుర్తుతెలియని వ్యక్తులు తగల పెట్టారు.స్థానిక నాయకుల ద్వారా సమాచారాన్ని అందుకున్న మండల యువనేత బొండాడ వెంకన్నబాబు ద్వారకాతిరుమల ఎస్సై జి.సతీష్ తో కలిసి నాగులపల్లి గ్రామానికి చేరుకుని స్థానిక నాయకులతో కలిసి వేరువేరు పొలాల్లోని ఘటన స్థలాలను పరిశీలించారు.దీనిపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని ఎస్ఐ సతీష్ తెలియజేశారు.మనకు అన్నం పెట్టే అన్నదాత రైతన్నకు మనం ఎప్పుడు అండగా ఉండాలని ఇటువంటి ఘటనలు ఇంకెప్పుడు జరగకుండా చూడాలని అన్నారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎంట్రపాటి సునీల్, నల్లూరి బాపనయ్య, నల్లూరి వెంకన్నబాబు, నారాయణపురం సర్పంచ్ దిలీప్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రతతో ఉండాలి

**- ప్రాధాన్యతా భవనాలను నెలాఖరులోగా ప్రారంభించాలి**
**- ఎంపిడిఓలకు కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశం**

ఏలూరు,మేజర్‌న్యూస్ :జిల్లాలో అన్నిగ్రామాల్లోని ప్రధాన రహదారులు ఆహ్లాదకరంగా పరిశుభ్రతగా ఉండేలా చొరవతీసుకోవాలని యంపిడిఓలను జిల్లాకలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. మంగళవారం గోదావరి సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై నిర్వహించిన సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లాలోని యంపిడివోలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతిగ్రామంలోను రహదారులపై ఎటువంటి చెత్తా చెదారాలు లేకుండా పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన శుభ్రతకు చొరవతీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండల పరిషత్ నిధుల నుంచి పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి జెసిబి,ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసుకొని చెత్తను తొలగించాలని దీనికి సంబంధించిన నివేదికను వారం వారం సంబంధిత జిల్లా పరిషత్ సిఇఓకి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు పూర్తయినవి స్థానిక శాసన సభ్యుల అనుమతితో ఈ నెలాఖరుకు ప్రారంభించి సంబంధిత శాఖలకి అందజేయాలని తెలిపారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన అంశాలను ఈ నెల 9వ తేదీలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పివో యం.సూర్యతేజ, డిఆర్వో డి.పుష్పమణి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**చిన్నపొరపాటుకు కూడా తావులేకుండా**
**జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక**
**జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**


ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేలా అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై పునశ్చరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబందించి కేంద్ర ఎన్నికల సంఘం , రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి నుండి వచ్చే మార్గదర్శకాలను క్షుణంగా చదివి అర్థం చేసుకుని జాగ్రత్తగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలన్నారు. ఎన్నకల నిర్వహణకు సంబందించి పనులు తొలి ప్రాధాన్యతనిస్తూ ఎక్కడా ఎటువంటి చిన్న పొరపాటు జరుగకుండా జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. జిల్లాలో అన్ని మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సంబంధిత తహశీల్దారు, యంపిడివో, ఎస్ హెచ్ఓ లు పది రోజులలోపు సందర్శించి సంయుక్తతనిఖీ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈపి, జెండర్ రేషియోను కూడా పరిశీలించాలని ఓటరు జాబితాలో మరణించిన వారి పేర్లు లేకుండా సరిచూచుకోవాలన్నారు. తుది జాబితా విడుదల చేసిన కారణంగా ముందుగా విచారణ చేసి జిల్లా ఎన్నికల అధికారి వారి అనుమతితో మాత్రమే తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల నియమ నిబంధనవళిని పారదర్శకంగా అమలు చేయాలన్నారు.నియోజకవర్గ స్థాయిలోనే ఏవైనా ఫిర్యాదులు ఉంటే పరిష్కరించాలన్నారు.రాష్ట్ర సరిహద్దు నియోజకవర్గాలైన చింతలపూడి, పోలవరం, నూజివీడు, ప్రాంతాల్లో సంబందిత మండల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. చెక్ పోస్టులను పటిష్టంగా నిర్వహించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతివారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే సెక్టార్ల అధికారుల నియామకం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండు షిఫ్టులతో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాల్లో వచ్చే ప్రతికూల వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభంనుండి ఎన్నికలు ముగిసేవరకు ప్రతి అంశంకు సంబంధించి రికార్డును తప్పని సరిగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మ్యాన్ పవర్, ఎన్నికల శిక్షణ, మెటీరియల్ మేనేజ్ మెంట్, ట్రాన్స్ పోర్ట్, స్వీప్ కార్యక్రమాలు, ఈవిఎం మేనేజ్ మెంట్, ఎన్నికల వ్యయం, పోస్టల్ బ్యాలెట్, మీడియా రిలేషన్స్, తదితర అంశాలకు సంబంధించి ఆయా నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. స్వీప్ కార్యక్రమాల్లో బాగంగా ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగంపై తక్కువ నిడివిగల షార్ట్ ఫిల్మ్‌లు, తదితర వాటిని సేకరించి ఉత్తమ వాటిని ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రెవిన్యూ, పోలీస్ శాఖల సమన్వయం ఎంతో కీలకమ న్నారు. జిల్లాలో ఎన్నికలను చక్కటి వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల విషయంలో మండల తహశీల్దార్ స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ ఆయా విభాగాలకు చెందిన నోడల్ అధికారులు వారికి నిర్దేశించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఓటర్ల తమ ఫిర్యాదుల నమోదుకోసం ప్రత్యేకంగా 1950 టోల్ ఫ్రీ నెంబరుపై అవగాహన పరచాలన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాలను పరిశీలించి గతంలో జరిగిన ఎన్నికల పరిస్థితులను విశ్లేషించుకొని దానికి అనుగుణంగా ప్రస్తుత ఎన్నికలకు ప్రణాళిక చేసుకోవాలన్నారు. ఈపి రేషియే ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి అందుకుగల కారణాలను పరిశీలించాలన్నారు. సమావేశంలో సెబ్ అధనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, ఐటిడిఏ పివో యం.సూర్యతేజ, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఆర్డిఓలు ఎన్ ఎస్ కె. ఖాజావలి, ఎ.అద్దయ్య, వై.భవాని శంకరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## 3 వేల క్వింటాళ్ళ రేషన్ బియ్యం నిల్వలు గుర్తింపు



ఏలూరు,మేజర్‌న్యూస్ : కరణం కుమార్,రీజినల్ విజిలెన్స్ ,ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి,ఏలూరు వారికి రేషన్ బియ్యం అక్రమముగా నిల్వ చేసినట్లు వచ్చిన విశ్వసనీయ సమాచార ప్రకారం వారి ఆదేశాల మేరకు కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామములో గ్రంధి శ్రీనివాస రావు నకు చెందిన గోడౌన్ నందు విజిలెన్సు,రెవిన్యూ,పౌర సరఫరా అధికారులు తనికీ చేయగా 3 వేల క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమముగా నిల్వ చేసినట్లు గుర్తించారు. అతనిని ప్రశ్నించగా,ఆతను కన్నాపురం పరిసర ప్రాంతాలలో లబ్దిదారుల నుండి కిలో రు.12 లకు కొనుగోలు చేసి కొయ్యలగూడెం ఏరియా లోని పౌల్ట్రీ ఫారంలకు అధిక ధరలకు అమ్ముచున్నట్లుగా తెలియచేసారు. ఈ తనికీలో రు.1లక్ష 20 వేలు విలువ కలిగిన బియ్యం సీజ్ చేసి గ్రంధి శ్రీనివాస రావు పై నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేయడమైనది. ఈ తనికీ నందు విజిలెన్సు ఎస్ఐ సిహెచ్ రంజిత్ కుమార్,విజిలెన్సు తహసిల్దార్ బి.కన్యాకుమారి, రెవిన్యూ,పౌర సరఫరా అధికారులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు బానిసలైన వారికోసం డీ-ఎడిక్షన్ సెంటర్‌లు



ఏలూరు,మేజర్‌న్యూస్: నవజీవన్ బాలభవన్‌ఆధ్వర్యంలో చాటపర్రు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు మాదక ద్రవ్యాలు,సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్క్‌షాప్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు,సోషల్ మీడియా వ్యసనం ఒక మానసిక రుగ్మత,అని సరి అయిన అవగాహనతో ఈ రుగ్మతలను కట్టడి చేయవచ్చు అన్నారు. మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని అంతేకాక మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారు అని సరి అయిన అవగాహనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చు అన్నారు. జోనల్ కోఆర్డినేటర్ బి.నేహెమియా, వాసే జయపాల్ మాట్లాడుతూ మానసిక సమస్యలకు విజయవాడ పెజ్జోనిపేట లోని నీతోడు మానసిక వికాసకేంద్రాన్ని ఉచితంగా సంప్రదించవచ్చు అన్నారు.'నవజీవన్ బాల భవన్ ఏర్పాటు చేసిన బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఉన్నాయి అని,ఈ లాంటి సమస్యలతో ఉన్న విద్యార్థులకు,యువతకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9490492020, అని అన్నారు. ఈ కార్యక్రమములో చాటపార్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్, ఆశా ,ఆరోగ్య కార్యకర్తలు,పాల్గొన్నారు.